ప్రజాశక్తి

గురువారం 12 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి





వాణిజ్య పన్నుల శాఖలో... రూ.200 కోట్ల ఆదాయానికి గండి!



- విచారణాధికారుల అంచనా
- వ్యాపార సంస్థలతో పన్నులశాఖ కుమ్మక్కు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

వాణిజ్య పన్నుల శాఖలో అవినీతి గుట్టురట్టవుతోంది. కొంతమంది అధికారుల నిర్వాకంతో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో దాదాపు రూ.200 కోట్ల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండిపడినట్లు విచారణ చేపట్టిన అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. కొన్ని వ్యాపార సంస్థల నుంచి గతం కంటే ఆదాయం తక్కువ రావడంతో వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు అనుమానమొచ్చింది. ఆదాయం తగ్గడంపై ఆరా తీస్తే సర్కిల్ కార్యాలయాల నుంచి జాయింట్ కమిషనర్ కార్యాలయం వరకు కొంతమంది అధికారులు వ్యాపార సంస్థలతో కుమ్మక్కయినట్లు తేలింది. ఆదాయం తక్కువ వచ్చినప్పుడు స్పందించి, కారణాలు తెలుసుకొని సరిచేయాల్సిన ఆడిట్ విభాగం ఆ తరహా పరిశీలనచేయలేదని ఉన్నతాధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. టర్నోవర్‌పై పన్ను కట్టాల్సిరావడంతో ఆ టర్నోవర్ తక్కువచేసి చూపించడం, వే బిల్లులన్నీ ఆన్‌లైన్‌లో నమోదుచేయకుండా చేస్తున్న వ్యాపార సంస్థల తప్పుడు పద్ధతులను కొంతమంది అధికారులు చూసీచూడనట్లు పోవడంతో అంచనాకు తగినట్లు ఆదాయం రాలేదని తేలింది. ఆ రకంగా రూ.200 కోట్ల ఆదాయానికి గండిపడిందని ప్రాథమికంగా తేల్చారు. ఆదాయం తగ్గడంపై చేపట్టిన విచారణలో వ్యాపారులతో కొందరు శాఖాధికారులు కుమ్మక్కయినట్లు తెలుసుకున్నారు. వ్యాపార సంస్థలతో కుదుర్చుకున్న అవగాహన మేరకు ఈ తతంగం కొంతకాలంగా సాగుతున్నట్లు రాష్ట్ర పన్నులశాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయంలో గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ వ్యవహారం బయటకురాకుండా పన్నులశాఖ కార్యాలయంలోకి ఉద్యోగులు తప్ప ఇతరుల ప్రవేశాలపై అధికారులు ఆంక్షలు విధించారు. కార్యాలయం లోపలకు వెళ్లాలంటే అధికారుల అనుమతి తప్పనిసరిచేశారు. ఈ ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల కాలంలో చేసిన వసూళ్ల ప్రగతిని చెప్పడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. రాష్ట్ర కార్యాలయంలో తప్ప ఆదాయ సమాచారం జాయింట్ కమిషనర్ కార్యాలయంలో దొరకదని సమాధానమిస్తున్నారు. సంయుక్త కమిషనర్ (రాష్ట్ర పన్నుల)-1 నాగార్జునరావును వివరణ కోరే ప్రయత్నం చేయగా, ఆడిట్ అవుతుందని తప్పించుకున్నారు. ఇదే విషయం డిప్యూటీ కమిషనర్ సిహెచ్‌సివి రవికాంత్ వద్ద ప్రస్తావిస్తే ఈ ఏడాది ఇంతవరకు ఎంత వసూళ్లయిందన్న సమాచారమంతా రాష్ట్ర కార్యాలయంలోనే ఉంటుందని, ఇక్కడ లభ్యంకాదని చెప్పారు. ఆడిట్ ఇక్కడేమీ జరగలేదని చెప్పుకొచ్చారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలపై చర్చ



కార్మికుల తరుపున చర్చిస్తున్న వెంకటరెడ్డి, సుబ్బారావు తదితరులు

ప్రజాశక్తి-విశాఖపట్నం : జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఆదేశాలతో కార్మిక సంఘాల ప్రతినిధులతో అదనపు కమిషనర్లు ఎస్-ఎస్.వర్మ, వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్‌జి శాస్త్రి సమావేశమై పారిశుధ్య కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్మికుల ప్రధాన డిమాండ్లను కార్మిక సంఘాల నాయకులు అధికారుల ముందు ఉంచారు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులకు సబ్బులు, నూనెలు, బ్లీచింగ్, పారలు, చీపుర్లు, గ్లౌజులు, యాప్రాన్లు మొదలైనవి అందించాలని తెలుపగా అవి టెండర్ దశ పూర్తి అయిందని, త్వరలో అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. పారిశుధ్య పనులకు, క్లాప్ వాహనాలపై గర్భిణులను, వృద్ధులను, బాలింతలను పంపించవద్దు అని అడగగా వారికి మినహా ఇస్తామని అధికారులు తెలిపారు. 5025 పారిశుధ్య కార్మికులు ఉండాలని, ప్రస్తుతం 1200 మంది క్లాప్ వాహనాలకు వెళ్తున్నారని, 482 మందిని త్వరలోనే నియామకం చేస్తామని అధికారులు చెప్పారు. మరో 500 మంది నియామకానికి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. కార్మికులు ఉదయం 5.30 గంటలకు బదులు 6 గంటల నుండి వచ్చేలా ఆదేశిస్తామని, కార్మికులకు ఐడి కార్డు, క్లాప్ డ్రైవర్ల జీతం, మలేరియా విభాగంలో పనిచేసే వారి హెల్త్ అలవెన్స్, జివిఎంసిలో క్యాంటీన్ నిర్వహణ పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి కౌన్సిల్ అనుమతితో ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ అన్ని సంక్షేమ పథకాలు జిఒ ప్రకారం వర్తిస్తాయని, అందుకు కార్మికులకు సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. యూనియన్ నాయకులు అందరూ జివిఎంసిని శానిటేషన్ పరంగా మంచి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే విధంగా సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్ కెవిఎన్.రవి, కార్యనిర్వాహక ఇంజినీరు (మెకానికల్) సుబ్బారావు, కార్మిక సంఘ నాయకులు వెంకటరెడ్డి, సుబ్బారావు, టి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ చేరుకున్న వందేభారత్ రైలు

వార్త మెయిన్‌లో..

హెచ్‌పిసిఎల్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో సిఐటియు విజయభేరి

వార్త మెయిన్‌లో..

సమస్యలపై అంగన్‌వాడీల ధర్నా

వార్త 5లో..



ట్రెయినీ ఐఎఎస్‌ల బృందమనుద్దేశించి మాట్లాడుతున్న విశాఖ కలెక్టర్, జాయింట్ కలెక్టర్

కలెక్టర్‌ను కలిసిన ట్రెయినీ ఐఎఎస్‌లు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : శిక్షణలో భాగంగా విశాఖ వచ్చిన 22 మంది ఆలిండియా సర్వీసెస్ ఐఎఎస్ ట్రెనీ అధికారులు బుధవారం కలెక్టర్ మల్లికార్జున, జాయంట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్‌ను కలిశారు. బృంద శిక్షణలో భాగంగా జిల్లాలో నాలుగు రోజుల పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు పరిశీలన జరిపారు. వైజాగ్ పోర్టును కూడా ట్రెయినీ ఐఎఎస్‌లు సందర్శించారు. పోర్టు చైర్మన్ కె.రామమోహనరావు వారిని స్వాగతించారు. పోర్టు కార్యకలాపాలను వివరించారు.

స్టీల్‌ప్లాంట్ మిగులు భూములను నిర్వాసితులకు పంచాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : స్టీల్‌ప్లాంట్ కోసం రైతుల నుంచి సేకరించిన భూముల్లో వాడకుండా మిగిలినవాటిని నిర్వాసితులకు తిరిగి పంపిణీ చేయాలని సిఎఫ్‌టియుఐకి చెందిన సంప్రదాయ మత్స్యకారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.లక్ష్మి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాల జెఎసి చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 651వ రోజుకు చేరాయి. దీక్షల్లో సంప్రదాయ మత్స్యకార మహిళలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిర్వాసితుల్లో 8,500 మందికి నేటికీ స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పించలేదన్నారు. అటువంటప్పుడు వారు ఇచ్చిన భూములను తిరిగి వారికే ఇవ్వాలన్నారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించలేని కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చిన భూములను, స్టీల్ ప్లాంట్‌తో సహా అమ్ముకుంటుందా అని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ మిగులు భూములను అమ్మితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.లక్ష్మి, దుర్గ, ఎం.దివ్య, కె.గౌరి, ఎ.లక్ష్మి, లండా ఎర్రమ్మ, చిన్న రాము తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి ఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణ

ఇపిడిసిఎల్ సిఎమ్‌డి సంతోషరావు



ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

2023-24 ఆర్థిక సంవత్సరపు విద్యుత్ ఛార్జీల (టారిఫ్) పెంపు ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఈ నెల 19, 20, 21న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తుందని ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి కె.సంతోషరావు తెలిపారు. విశాఖపట్నంలోని ఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు ఉదయం 10.30 నుంచి ఒంటిగంట వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని బుధవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, పి.రాజగోపాల్ రెడ్డితో పాటు ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ, ఇపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో మూడు విద్యుత్ పంపిణీ సంస్థల టారిఫ్‌పై సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. తమ అభిప్రాయాలను ఆయా జిల్లాలోని సమీప ఎస్ఇ, లేదా డిఇ కార్యాలయాల నుంచి ముందుగా నమోదు చేసుకున్నవారి, విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో నమోదుచేసుకోనివారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు.

సులబ్ కాంప్లెక్స్ తెరిపించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో ఫిష్ మార్కెట్‌ను ఆనుకొని ఉన్న సామూహిక మరుగుదొడ్డు (సులబ్ కాంప్లెక్స్)ను తక్షణం తెరిపించాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు కర్రి చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సులాబ్ కాంప్లెక్స్‌ను రెండున్నర సంవత్సరాల క్రితం మూసివేశారని, దీంతో ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వచ్చే ప్రయాణికులతో పాటు, ఫిష్ మార్కెట్‌కు వస్తున్న ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని వివరించారు. ముఖ్యంగా మత్స్యకార మహిళలు మరుగుదొడ్డి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ జోక్యం చేసుకొని సామూహిక మరుగుదొడ్లను తిరిగి తెరిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఎపిని చీల్చే ప్రయత్నం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వచ్చే ఎన్నికలలోపు ఆంధ్రప్రదేశ్‌ను రెండు లేదా మూడు భాగాలుగా చీల్చాలని వైసిపి నేతలు చూస్తున్నారని, విశాఖను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు డిమాండ్ వెనుకున్న అర్థం ఏమిటి అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. బిజెపి నగర కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి ఏమి చేశారో చెప్పాలని డిమాండ్‌చేశారు. ధర్మాన వ్యాఖ్యలు వ్యక్తిగతమా, లేక వైసిపి అజెండా నా అన్న సమాధానం ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. ఆ వ్యాఖ్యలు వ్యక్తిగతమైతే పార్టీ నుంచి అతన్ని సస్పెండ్ చేయాలని, పార్టీ అజెండా అయితే గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన 45 నెలల్లో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ నారాయణరాజు, సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : సంక్రాంతి పండగ నేపథ్యంలో దొంగతనాల నివారణపై ఎంవిపి పోలీస్‌స్టేషన్ పరిధి శివాజీపాలెం చిన్న పోలమాంబ గుడి సమీపంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పండగకు సొంత గ్రామాలకు వెళ్లే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరించారు. ఈ కార్యక్రమంలో ద్వారకా జోన్ సిఐ బండారు రమణమూర్తి, ఎంవిపి క్రైమ్ ఎస్ఐ ఆర్.ఎ.కొండ, క్రైమ్ కానిస్టేబుల్స్ ప్రసాద్, రవి పాల్గొన్నారు.

ఘనంగా పివి.చలపతిరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి తొలి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివి.చలపతిరావు సంస్మరణ సభ విశాఖ బీచ్ రోడ్‌లోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం నిర్వహించారు. పివి.చలపతిరావు చిత్రపటానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు, సిఎం.రమేష్, భాగయ్య, పివిఎన్.మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీలపై దాడులు చేస్తూ వైసిపి వికృత ఆనందం

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : రాష్ట్రంలో మైనారిటీ, దళితులపై కక్షకట్టి ప్రాణాలు తీస్తూ, వేధింపులకు గురి చేస్తూ వైసిపి నాయకులు వికృతానందం పొందుతున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి నజీర్ ఆరోపించారు. విశాఖలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విజయవాడ తూర్పు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న దేవినేని అవినాష్ ఆ ప్రాంతంలోని రాణిగారితోటలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో పింఛన్ అడిగిన మైనారిటీ మహిళా రమీజాపై మూకుమ్మడిగా దాడిచేయటం హేయమైన చర్య అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని వారు ఇంటి ముందుకు రావడం దేనికని ప్రశ్నించారు. దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి మైనారిటీ మహిళకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని దళిత, మైనారిటీలు సంఘటితమై పోరాడకపోతే పరిస్థితులు మరింత అస్తవ్యస్తమవుతాయన్నారు. పోలీసులు వైసిపి నాయకులకు ఊడిగం చెయ్యడం మానుకోకపోతే కోర్టుల్లో ప్రయివేట్ కేసులు ఎదుర్కోకతప్పదని హెచ్చరించారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అణగారిన తరగతులుగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతి, అసమానతల తొలగింపుకోసం తెచ్చిన ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం కాలపరిమితి 2023 జనవరి 23తో ముగుస్తున్నందున శాసనసభ సమావేశాలు జరిపి గడువు పెంచుతూ ఆమోదించాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామమూర్తి కోరారు. సబ్ ప్లాన్ నిధులు ఎస్‌సి, ఎస్‌టిల ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలన్నారు.

కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు ఇఒ కృతజ్ఞతలు


కలెక్టర్‌ను సత్కరిస్తున్న ఇఒ శిరీష

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్సవాలు విజయవంతమయ్యేందుకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్‌కు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీష, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంపలి రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను వారు కలిసి సత్కరించి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఫోటో, ప్రసాదం అందజేశారు. ఉత్సవాలు విజయవంతం కావడం, అమ్మవారి ఆదాయం రూ.నాలుగున్నర కోట్లకు అధిగమించడం, వివిధ ప్రభుత్వ శాఖలు సహకరించడం వెనుక కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అందించిన సహకారం మరువలేనిదని ఈవో కె.శిరీష ఈ సందర్భంగా అన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్గశిర మాసోత్సవాలను నిర్వహించడంపై ఈఓ, సిబ్బంది, ధర్మకర్తల మండలిని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అభినందించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ తోకాడ డో.నెం. 5-24-2/4 వాస్తవ్యులైన కొత్తపల్లి భద్రయ్యగారి కుమారుడు వెంకటేశ్వర్లుగారు యిచ్చిన భోగట్టాపై యీ ప్రకటన ఇవ్వడమైనది.

యిందుమూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా క్రింది షెడ్యూలు ఆస్తిని సదరాస్తి యజమానులైన మాగంటి రవీంద్రనాథ్ తండ్రి లేటు ఉమామహేశ్వరరావు గార్ల నుండి కొనుగోలు చేయ నిశ్చయించుకొని అగ్రిమెంట్ చేసుకొనియున్నారు. సదరు యజమానులు వారికి ఒరిజినల్ దస్తావేజునెం. 202/2010 పోయినందున నకలు మరియు పోలీసు కంప్లయింటు యిచ్చి తద్వారా నా క్లయింటుకు అమ్ముచున్నారు. కావున సదరాస్తిపై ఎవరికైన ఎటువంటి అభ్యంతరాలు ఉన్నయెడల యీ ప్రకటన తేదీలగాయితూ వారంలోగా క్రింది అడ్రస్సుకు రాతపూర్వకంగా తెలియజేయవలెను. లేనిచో నా క్లయింటు సదరాస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొందురని తెలియజేయుచున్నాను. ఆ తదుపరి వచ్చు ఎటువంటి ఆక్షేపణలు నా క్లయింటును బంధింపజాలవు.

షెడ్యూలు ఆస్తి

విశాఖపట్నంజిల్లా ద్వారకానగర్ సబ్‌రి॥ ఆఫీసు జివిఎంసి లిమిట్స్ మధురవాడ ఉడాలేఅవుట్ మధురవాడ గ్రామం సర్వేనం. 7/1 ఫ్లాట్‌నెం. MIG-197లో 289 చ॥గ॥లలో నిర్మించిన ఆర్.సి.సి.బిల్డింగ్ డో.నెం. 39-33-20/5/2 ఇంటికి హద్దులు

తూర్పు: 30 అడుగుల రోడ్డు

దక్షిణం : ఫ్లాట్ నెం. **MIG-196**

పడమర : ఫ్లాట్‌నెం. **MIG-192**

ఉత్తరం : ఫ్లాట్ నెం. **MIG-198**

కె.వి.స్వామి, ఎమ్.దివ్య

వై.నాగమల్లిక

న్యాయవాదులు, డో.నెం. 26-46-2/1 చైతన్యనగర్, పాతగాజువాక విశాఖపట్నం-26. సెల్: 9948295935

అపూర్వ కలయిక

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : నగరంలోని సిబిఎమ్ హైస్కూల్ 1964 ఏడాది ఎస్ఎస్ఎల్‌సి బ్యాచ్ విద్యార్థులు 59 ఏళ్ల తర్వాత దసపల్లా హోటల్‌లోబుధవారం కలుసుకున్నారు. ఎక్కడెక్కడో వివిధ హోదాల్లో స్థిరపడ్డ వారంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాల్లో తేలియాడారు. వీరంతా అసోసియేషన్‌గా ఏర్పడ్డారు. అధ్యక్షునిగా బిసి హెచ్.మసేన్, కార్యదర్శిగా కంకటాల ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు.

BEFORE THE HONOURABLE COURT OF THE 7th ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

O.S.352 / 2022

Between:
Sri Padavala ThirumalaRao,
S/o. Ramarao (Late) ... Petitioner & Plaintiff

And:
Sri Lankalapalli Anand Kumar
S/o. Apparao ..Respondent & Defendant

NOTICE TO DEFENDANT:
Sri LANKALAPALLI ANAND KUMAR, S/o. Apparao, Hindu, aged 35years (PAN AECPL6819E) Aadhar 5976 2053 7881, D.No.1-56-8, 8/1, Sector : Plot No 7 MIG of MVP Colony Layout Visakhapatnam (Office Address)

The above suit was filed for eviction of the defendant from the suit schedule property mentioned hereunder by the plaintiff. The Honourable court has ordered to issue notice In the above suit. To the defendant to serve summons/notice by way of publication and direct ot publish the same by way of substitute service of court notice.

Please take notice in this suit proceedings, stands posted to **31-01-2023** before the above named Honourable court by **I0.30 am** either in person or through your counsel for appearance. If you fail to attend the court on the said date & time the same will be decided exparte

SCHEDULE PROPERTY

All the site measuring 289 square yards with ground floor with plinth area of 2,100 square feet ground floor bearing D.No 1-56-8 and 1st Floor 2.100 square feet bearing D.No 1-56-8/1 situated at Plot No.7, MIG of Muvvalavani palem Layout, Sector -1, Venkojipalem Villege, Visakhapatnam

BOUNDARIES EAST : 60 Feet Road: SOUTH : Plot No. 8
WEST : Plot No. 18 NORTH : Plot No.6

Smt. BHIMANADHAM PADMAJA
ADVOCATE

VISAKHAPATNAM # 43-10-34. III floor GVK Towers:
Date : 10-01-2023 Dwarakanagar , VISAKHAPATNAM

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR JUDGE, AT: VISAKHAPATNAM

I.P. 42/2022

Between:
Sri Munagavalasa Srikanth Bhagirath Patnaik
S/o. Nageswara Rao, Hindu, aged 38 years, D.No. 10-12-10/2, Rednam Gardens, VSP-2
Rest at D.No. 50-81-12, Seethammapeta, Visakhapatnam-16 . . . Petitioner

And:
Smt. Bondala Nagaveni and 63 others
....Respondents

GENERAL NOTICE

Please take noitce that the petitioner filed the above I.P. under Section 10 of Provincial Insolvency Act 1920 against the Respondents to adjudge his as insolvent which stands posted to **27-01-2023** for your appearance. It is hereby called up on the PUBLIC IN GENERAL that if any individual having objections regarding the above issue they can appear in the above court at **10-30 A.M.** and on the above date for hearing and submit their objections if any and if there is no objections, the above matter will be decided according to law.

(By the Order of Honourable Court of the II Addl. Senior Civil Judge Court at Visakhapatnam)

S.V.PRASAD
P.V.LAKSHMI
Advocates,
Visakhapatnam

Visakhapatnam
Dt. 11-01-2023

పారిశుధ్య సిబ్బందికి దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : పాత నగరంలోని శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యాన శ్రీ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా 7వ రోజైన గురువారం సంఘ సేవకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ జివిఎంసి పారిశుధ్య సిబ్బందికి దుప్పట్ల పంపిణీ చేశారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు ఒక ఆటోమేటిక్ కంప్యూటర్ కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేది పారిశుద్ధ కార్మికులేనన్నారు. ఈ సందర్భంగా 39వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగరాజును వివేకానంద సంస్థ ఆధ్వర్యాన సత్కరించారు. సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సభ్యులు డిఎస్ అగర్వాల్, అప్పలకొండ, దూడరాజు, ముత్యాలు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టువారి దివ్య సముఖమునకు

I.A.No. 375/2022 O.S.No.86/2016

పెంటకోట రమణమ్మ . . . పిటిషనరు/వాది
కొటికలపూడి వెంకటేశ్వరరావు
. . . రెస్పాండెంట్లు / ప్రతివాదు

టు: 10వ రెస్పాండెంటు (Proposed)
వడ్రేవు త్రిపుర సుందరి, భర్త కృష్ణ కళ్యాణం, సా॥ డో.నెం.49-35-60, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.

పై నెంబరు దావాలో చనిపోయిన 1వ ప్రతివాదికి మిమ్ములను వారసులుగా, 10వ ప్రతివాదిగా add చేయమని దాఖలు చేయవలసిన పిటిషన్ను దాఖలు చేయుటలో కలిగిన ఆలస్యమున్ను క్షమించకోరి పై నెంబరు పిటిషనుతో పాటు I.A.376/2022రున Abatement Ordersను setacide చేయమని పిటిషను, I.A.377/2022రున వారసులు పిటిషన్ను దాఖలు చేయగా సదరు పిటిషన్లు విషయమై నీకు ఎట్టి ఆక్షేపణలున్ను **2023వ సం॥రం ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** ఖద్దునకు గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి కోర్టు వారితో మనవి చేసుకొనవలెను. లేనియెడల సదరు విషయమై నీ వరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

కె.దేవిడ్
పిటిషనరు/వాది తరపు అడ్వకేట్
చోడవరం,
చోడవరం, తే:11-1-23

IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM

C.M.A. No. 17 of 2020

Between:
Smt. Aiti Appala Narasamma
. . . . Appellant

And:
Smt. Ommi Ramulamma and 5 others . . . Respondents

To:
Isarapu Appala Konda,
W/o. Chinna Rao, Hindu, aged about 37 years, Resident of C/o. Kolli Mallayya, Sathivanipalem, Jaggayyapalem Post, Pendurthi, Visakhapatnam - 530012

NOTICE

Take notice that the above named Appellant has filed the present C.M.A. against the Respondents by prajying the Honourable Court to set aside the Decree and Order dated 25-01-2020 in I.A.No. 603 of 2019 in O.S.No. 279 of 2019 on the file of Honourable Principal Junior Civil Judge court at Bheemunipatnam and for costs and such other reliefs. As such you are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material question relating to the above appeal on **06-02-2023 at about 10-30 A.M.** in default of your appearance on that day the appeal will be heard and determined in your absence.

M.B.GANGESH,
Advocate
D.No. 29-2-34, Beside lane of Vinod Law House, Opp. District Court, Visakhapatnam - 530 022.
Cell : 96039 37072

BEFORE THE HON'BLE DISTRICT CONSUMERS DISPUTES REDRESSAL COMMISSION-II, AT VISAKHAPATNAM

C.C.166/2022

Between:
Sunku Bharath Kumar ...Complainant

And:
The Managing Director, Samsung India Electronics Pvt. Ltd.,
Corporate Office, Gurgaon, Haryana-122202 and 2 others
...Opposite Parties

NOTICE

To
Opposite Party No.2:
Authorized Signatory, Sonovision Electronics Pvt. Limited,
near Diamond Park, Dwarakanagar, Visakhapatnam-530016.

Opposite Party No.3:
The Authorized Service Centre, Samsung India Electronics Pvt. Ltd.,
HEAD 4, APSB Colony, Backside Side Jomy Function Hall, Pothinamallayapalem, Visakhapatnam-530041.

Please take Notice that the above Complaint filed against you by the above named complainant, stands posted to **20-01-2023** for your appearance and therefore, you are hereby directed to appear, either in person or through your counsel on **20-01-2023** at **10.30** am before the Hon'ble District Consumer Forum-II, Visakhapatnam, failing which appropriate steps will be taken against you as warranted under law.

(By Orders of the Hon'ble District Consumer Forum -II, Visakhapatnam)

Dr. KUNA SURYANARAYANA,
Advocate
DL 94, Panorama Hills, Shriram Properties, Madhurawada,Visakhapatnam-45,
Cell: 9059810639.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT: VISAKHAPATNAM

I.P. 44/2022

Between:
Smt. Enti Kasulamma,
W/o. E. Manga Raju (Late), R/at D.No. 24-2-74, Thamson Street, Old Post Office, Visakhapatnam. . . . Petitioner

And:
Smt. Konada Urvasi & 5 others
....Respondents

GENERAL NOTICE

The Public are hereby informed that the above petitioner filed the above I.P.No.44/2022 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare her as an insolvent and the matter stands posted to **30-01-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **30-01-2023** either in person or through an Advocate at **10.30 AM.** as otherwise the matter will be proceed further.

(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court At Visakhapatnam)

GEDDAM RAJ KUMAR,
Advocate,
Visakhapatnam,
Cell. 8919456652

మహారాజశ్రీ అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P.No. 1/2022 in O.S.No. 152/2010

డిక్రీహోల్డర్:
కాంద్రేగుల నాగ వెంకట రామేశ్వరరావు
. . . D.Hr / వాది

అండ్: కాకరాపల్లి ఉమాశ్రీనివాసరావు
. . . J.Dr / ప్రతివాది

నోటీస్

టు:
J.DR: కాకరాపల్లి ఉమాశ్రీనివాసరావు, తండ్రి సూర్యనారాయణ, హిందూ, వయసు 53 సం॥లు, వ్యాపారం, రోడ్ నెం.5, జి1, సాయికృష్ణ టవర్స్ జె.ఆర్.నగర్, వెంకోజీపాలెం, విశాఖపట్నం.

ఆర్డర్ 21 రూల్ 22 సి.పి.సి. ప్రకారం నోటీస్

పై నెంబరు ఇ.పి.లో శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **31-01-2023 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములను తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షముందు పై నెంబరు ఇ.పి. తీర్మానించబడును.

ఎం.వి.రెడ్డినాయుడు
డి.హెచ్.ఆర్.తరుపు అడ్వకేట్, అనకాపల్లి
సెల్ నెం. 9247833057

అపోలోలో అరుదైన శస్త్రచికిత్స



వివరాలు తెలియజేస్తున్న డాక్టర్ అబ్దుల్ డి ఖాన్‌తో పాటు రోగి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ హెల్త్‌సిటీ అపోలో ఆసుపత్రిలో అంగ వైకల్య ఎముకలను సవరించే అరుదైన, సున్నితమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. బుధవారం అపోలో ఆసుపత్రిలో సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, హెచ్ఒడి డాక్టర్ అబ్దుల్.డి.ఖాన్ విలేకర్లతో మాట్లాడుతూ, నగరానికి చెందిన 52 ఏళ్ళ మహిళ డయాబెటిక్ కారణంగా ఎడమ పాదం అన్ని వేళ్ళు వంకరబోయి అంగవైకల్యంతో అపోలో ఆసుపత్రిని వచ్చిందన్నారు. రోగిని పరీక్షించిన డాక్టర్ అబ్దుల్ డి ఖాన్, ఎంఆర్ఐ స్కాన్‌లో అన్ని వేళ్ల వంకరపోవడంతోపాటు చిటికెన వేలికి ఇన్‌ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగి స్టెయిన్స్ బై. హాన్సన్ విధానం ద్వారా వేళ్లను సరిచేయడంతో పాటు ఇన్‌ఫెక్షన్ను తొలగించారు. రోగి ఒక్క రోజులోనే డిస్చార్జ్ చేసినట్లు తెలిపారు. రోగి, ఆమె కుటుంబ సభ్యులు డాక్టర్ డి ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

47వ వార్డులో గడపగడపకూ...

ప్రజాశక్తి -కంచరపాలెం : 47వ వార్డు పరిధిలోని పెద్దకొత్తూరు, జగ్జీవన్‌నగర్ ప్రాంతాల్లో బుధవారం ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.క రాజు, స్థానిక కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు కె.పి రత్నాకర్, రాయుడు శ్రీను, 47వార్డు నాయకులు వసంతల అప్పారావు, రాఘవులు, గురవాజీ, చందురెడ్డి, కనకరాజు, రమణ, ముక్క రమణ, రమేష్, భోగేశ్వరరావు, జయ కుమార్, వై.రమేష్, హరి, సాగర్, కిషోర్, భరత్, నర్సింగ్, అంబటి శైలేష్, చిరంజీవి, షేక్ బాబ్జి, జక్కంపూడి సత్యనారాయణ, సమ్మెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత పద్మనాభం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని రేవిడి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. అనంత ఫ్యాషన్ షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నీలో పద్మనాభం, భీమిలి, ఆనందపురం మండలాల నుంచి18 జట్లు పాల్గొన్నాయి. విజేతగా నిలిచిన పద్మనాభం జట్టుకు రూ.ఆరు వేలు, రన్నరప్ కృష్ణాపురం జట్టుకు రూ.మూడు వేలు. మూడో స్థానంలో నిలిచిన భీమిలి మండలం మద్దిపేట జట్టుకు రూ.రెండు వేలు నగదు బహుమతిని స్థానిక వైసిపి నేత ఎం.అప్పారావు అందజేశారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సంక్రాంతి సందర్భంగా బుధవారం కెపిఎల్ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించారు. స్థానిక వైసిపి నేత అక్కరమాని చినబాబు, పందిరి విజయ్‌కుమార్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వి శ్రీనివాసరెడ్డి, ఒఎస్‌జి ఫౌండేషన్ అధ్యక్షులు శివ ఈ పోటీలను ప్రారంభించారు.ఐదు జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులుతెలిపారు.

వివేకానందుని స్ఫూర్తితో సామాజిక సేవ

ప్రజాశక్తి -ములగాడ: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని 61వ వార్డుకు చెందిన సామాజిక సేవా కార్యకర్త, నేవల్ డాక్‌యార్డు కాంట్రాక్టు కార్మికుడు కాకి సంతోష్‌కుమార్ బుధవారం వన్‌టౌన్‌లోని వివేకానందుడి విగ్రహాన్ని శుభ్రపరిచి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని తనకు వచ్చే వేతనంలో 30 శాతం మొత్తాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు సంతోష్‌కుమార్ వెల్లడించారు.

రజక వృత్తిదారులకు రాయితీ రుణాలివ్వాలి

ఎపి రజక వృత్తిదారుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి కంచరపాలెం : రజక వృత్తిదారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మాధవధార, మురళీనగర్ వాటర్ ట్యాంక్ వద్ద బి.రాజారావు అధ్యక్షతన సంఘం సభ్యుల సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు మాట్లాడుతూ రజకుల నివాసానికి ఇళ్లు లేని పరిస్థితుల్లో అపార్ట్‌మెంట్ల వాచ్‌మెన్లగాను, ఇంటిపనివాళ్లుగా జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రజకులకు వృత్తి పరికరాలతోపాటు రాయితీ రుణాలను ఇవ్వాలని కోరారు. వత్తి స్థలాలు, సంచార లాండ్రీలకు జగనన్న చేదోడు పథకం కింద ఆర్థిసాయం అందించాలని కోరారు సభలు,



ధర్నా చేస్తున్న రజక వృత్తిదారులు

సమావేశాలపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ1 రద్దు చేయాలని కోరారు. కె.గోవిందరావు, బి రాజు, టి తిరుపతిరావు, పి అచ్యుతరావు, ఎ.సింహాద్రి, టి రాము, బి ధనుంజయ్ పాల్గొన్నారు

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి- ఆనందపురం:గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో పెద్దిపాలెం ఎంపిపి పాఠశాల విద్యార్థులకు బుధవారం నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్స్ స్థానిక సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ, ఉపసర్పంచ్ మరుపిల్ల నిర్మలమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.

రాజీవ్‌గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ, తమ సంస్థ ద్వారా జిల్లాలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాల నిర్వహణతోపాటు విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఉప్పాడ అప్పారావు, బలరాం, శుభం ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పివివి ప్రసాద్ పట్నాయక్, పాలూరి కృష్ణారావు, సాయి జ్ఞానేశ్వర్, ఎం రామునాయుడు, గేదెల శ్రీహరి, ఉప్పాడ బంగారురాజు, ఉప్పాడ శివకుమార్, హెచ్ఎం పి రోజారమణి, వి అనురాధ, సందీప్ పాత్రుడు పాల్గొన్నారు .

ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తా : నాగిరెడ్డి

ప్రజాశక్తి- గాజువాక: 76వ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ఆదర్శవార్డుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హామీనిచ్చారు. బుధవారం వార్డు కార్పొరేటర్, 76వ వార్డు ఇన్‌ఛార్జి రమణ ఆధ్వర్యంలో రూ. 70 లక్షల జివిఎంసి నిధులతో రోడ్డు డ్రైనేజ్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇన్‌ఛార్జి దొడ్డి రమణ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నియోజకవర్గంలోనే ప్రథమస్థానంలో 76వ వార్డు ఉందని, గడచిన మూడున్నరేళ్లలో 70శాతం అభివృద్ధి పనులు చేపట్టామన్నారు కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పి. సింహాచలం, జి.శ్రీను, తాటికొండ జగదీష్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పరాంకుశం ప్రమీల, నరసింహమూర్తి, తాటికొండ అచ్యుత్, పత్రీదేవి, కెవిఎస్ఎన్.రాజు, సోమనాథ్ రెడ్డి, వెంకన్న, నాగేష్, వి.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

నానాజీ, లాయర్ పిఎస్ రెడ్డి, నడుపూరు శ్రవణ్ కుమార్, గాలి బాబురావు, సచివాలయ కన్వీనర్లు పితా వెంకటేష్, నూకరత్నం, వరలక్ష్మి, పరమేశ్వరి, లక్ష్మి, రేవతి, ఆర్‌పి వెంకటలక్ష్మి, నిర్మల, పల్లవి, ఆదిలక్ష్మి, శశికళ, సుధాకర్‌నాయుడు సాయి పాల్గొన్నారు

హిందీ పుస్తకాల అందజేత

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక పిఎస్ఎం, జివిఎంసి ఉన్నత పాఠశాలలో బుధవారం పలువురు దాతల సాయంతో విద్యార్థులకు హిందీ పుస్తకాలు, అవసరమైన పరీక్ష ఫీజు అందజేశారు. కలిగొట్ల స్మిర్ల శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి, పి సీతారామయ్య రెడ్డిపల్లి అప్పలరాజు హిందీ పుస్తకాలు, పరీక్ష ఫీజు అందజేసినట్లు ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు తెలిపారు. సర్టిఫికెట్లు అందజేశారు.మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు, హెచ్ఎం తిరుమల శ్రీదేవి, హిందీ ఉపాధ్యాయులు సత్యరాజు పాల్గొన్నారు. ముందుగా పాఠశాలలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్న ఆలయంలో నిత్యాన్నదానానికి విశాఖ జిల్లా కొత్త జాలారిపేటకు చెందిన దుర్గా భవానీ దేవి రూ. లక్ష వితరణను చెక్కుగా అందించారు. విరాళాదాతకు ఆలయ సిబ్బంది స్వామి దర్శనాన్ని కల్పించి, అనంతరం స్వామి ప్రసాదంతో పాటు బాండు అందజేశారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి ఒకటోవార్డు, బంగ్లా మెట్టలో జెడ్‌సి బొడ్డేపల్లి రాము బుధవారం పర్యటించారు. రోజూ తాగునీరు సరఫరా చేయాలని స్థానిక మహిళలు విన్నవించగా, తగు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిని ఆదేశించారు. మురుగుకాలువలను శుభ్రం చేయాలని కోరగా, జెడ్‌సి స్పందించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, వైసిపి నేత వెంపాడ వెంకట˜మణ, తమ్మిన అశోక్, కుమిలి సూర్య నారాయణ పాల్గొన్నారు



బంగ్లామెట్టలో జెడ్‌సి రాము పర్యటన

నేరాలు ఘోరాలు

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

- నలుగురికి గాయాలు



ప్రమాదానికి గురైన కారు

ప్రజాశక్తి-నక్కపల్లి:జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. రాజమండ్రి నుండి విశాఖపట్నం బంధువుల ఇంటికి కారులో జి.కోటేశ్వరి, ఎం.సూర్య కుమారి, ఉత్తమ శ్రీరామ్ తేజ, వెన్య హాసిని వెళుతున్నారు. జాతీయ రహదారిపై గొడిచెర్ల వద్దకు వచ్చే సరికి కారు అతివేగంతో పొలాల్లోకి దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో కోటేశ్వరి, ఎంసూర్య కుమారి తీవ్ర గాయాలు కాగా, మిగిలిన వారు గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -గాజువాక : అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీనగర్‌లో జరిగింది. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలివి. నర్మాల రమణ (49) శ్రీనగర్‌లో నివాసం ఉంటున్నారు. అప్పులు ఎక్కువ అవ్వడంతో, తట్టుకోలేక చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోసారి నమ్మి మోసపోవద్దు!

ప్రజాశక్తి- గాజువాక : ఒక్క ఛాన్స్ అంటే నమ్మి అధికారం ఇచ్చినందుకు రాష్ట్రానికి, ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని, మరోసారి అవకాశమిచ్చే పరిస్థితుల్లో ప్రజలు లేరని విశాఖపార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి, జగన్‌కు దిమ్మదిరిగే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బుధవారం టిడిపి ఆధ్వర్యంలో 75వ వార్డు, పెదగంట్యాడ, ఎస్‌సి కాలనీల్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలను వివరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలోటిడిపి నేతలు పెద్దాడ సోమ నాయుడు నామాల పెంటయ్య అప్పారావు, వెళ్ళంకి రమణ, అప్పల రెడ్డి, అప్పారావు, ఉరుకుటి సుభాషిణి పాల్గొన్నారు

ఆకట్టుకుంటున్న రోబోటిక్స్ సాయిబాబా

ప్రజాశక్తి - ఆరిలోవ : చినగదిలి, నార్త్ షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రముఖ ఫైన్‌ఆర్ట్స్ ఆర్టిస్ట్ రవిచంద్ర రూపొందించిన రోబోటిక్స్ సాయిబాబా విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అచ్చంగా సాయిబాబాయే మాట్లాడుతున్నారా అన్నట్లు విగ్రహం నోటి వెంట ప్రవచనాలు చెప్పడం చూసి భక్తులు మధురానుభూతికి లోనయ్యారు.. ఈ విగ్రహాన్ని బుధవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాసరావు దంపతులు ప్రారంభించారు. భక్తుల సందర్శనార్థం కొద్ది రోజులు ఇక్కడ ఉంచామని, అనంతరం వేరే ఆలయానికి తరలించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు.

26న త్రిశక్తి ఆలయంలో విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి- గాజువాక: అయ్యన్నపాలెంలో త్రిశక్తి ఆలయంలో ఈనెల 26న విగ్రహాల ప్రతిష్ఠకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గాజువాక నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, టిడిపి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న మొల్లి ఆనంద్, మిగతా యువకులకు, అయ్యన్న పాలెం గ్రామ ప్రజలకు ప్రతిష్ఠించబోయే గ్రామ దేవతలు నల్లమారమ్మ, నూకాంబిక, పైడితల్లమ్మ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

జిఒ1 ప్రతుల దగ్ధం



జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి-పెందుర్తి : సభలు, సమావేశాలు, రోడ్‌షోలపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ1కి నిరసనగా బుధవారం పెందుర్తిలో ఆందోళన చేపట్టారు. జిఒ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శంకరరావు మాట్లాడుతూ, ప్రజల మనోభావాలను వ్యక్తీకరించేందుకు అస్కారం లేకుండా ఆంక్షలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. సిఐటియు నేతలు బి.రమణి, శంకరరావు, అప్పలనాయుడు, జగన్నాథస్వామి పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందిస్తున్న ఫారూఖీ, బర్కత్ ఆలీ

ప్రజాశక్తి- సీతమ్మధార/ కంచరపాలెం: 30వ వార్డు కుమ్మరివీధి జెండా చెట్టు వద్ద ఈనెల 31న విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో జరిగిన అగ్నిప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన సయ్యద్ గౌస్ కుటుంబానికి వైసిపి మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్.ఫారూఖీ, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ బుధవారం పరామర్శించారు. ఇద్దరు పిల్లలతో రోడ్డున పడిన కుటుంబానికి రూ.15వేలు ఆర్థికసాయాన్ని అందించారు. గౌస్ కుటుంబానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీనిచ్చారు.

ఎఫ్‌బిఎస్ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు

ప్రజాశక్తి -గాజువాక : భెల్ విశాఖ హెచ్‌పివిపి యూనిట్, ఎఫ్‌బిఎస్ ఎన్నికలలో బుధవారం రాత్రి మిశ్రమ ఫలితాలు వచ్చాయి. సిఐటియు, ఐఎన్‌టియుసి ప్యానెల్ నుంచి జి.దేముడు గెలుపొందగా, యునైటెడ్ ఫ్రంట్ ప్యానెల్ నుండి వై రాజన్ గెలుపొందారు. మొత్తం నలుగురు డైరెక్టర్లుకుగాను, రెండు స్థానాలు ముందుగానే ఏకగ్రీవమయ్యాయి. ప్రస్తుతం రెండు యూనియన్లకు చెరో డైరెక్టర్ పదవి దక్కింది. రెండు డైరెక్టర్లకు జరిగిన పోటీల్లో మొత్తం 408 ఓట్లు గాను, 373 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ట్రాఫిక్ సిఐగా సాయి

ప్రజాశక్తి -మధురవాడ/పిఎం.పాలెం : నార్త్‌జోన్ ట్రాఫిక్ సిఐగా నల్లి సాయి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. సిసిపిలో విధులు నిర్వర్తించే సాయి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ట్రాఫిక్ సమస్యల పై దష్టి సారించి నివారణ చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపడతామన్నారు.



ట్రాఫిక్ సిఐ నల్లి సాయి

ప్రతి వాహనదారుడూ ట్రాఫిక్ రూల్స్ పాటించేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలు, రాజకీయ నాయకులు, యువకులు, ప్రజా సంఘాల సహకారంతో ట్రాఫిక్ సమస్యలను పరిరక్షణకు కషి చేస్తానని సీఐ సాయి అన్నారు. పోలీసులకు కూడా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.గతంలో ఇక్కడ సిఐ గా పని చేసిన టి వి విజయ కుమార్ విశాఖ సిటీ వి. ఆర్ గా బదిలీపై వెళ్లారు.

విద్యాలయాల్లో వేడుకగా సంక్రాంతి సంబరాలు

జిల్లాలోని పలు మండలాల్లోని విద్యాలయాల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మాస్టార్లు సాంప్రదాయ దుస్తులతో హాజరుకాగా, రంగవల్లులు, భోగీమంటలు, హరిదాసులు, డూడూబసవన్నలు, పిండివంటలు, ఆటపాటలతో పండుగను ఆచారబద్ధంగా నిర్వహించారు.



భీమిలి ప్రకృతి స్కూల్‌లో ...

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కుమ్మరిపాలెం ప్రకృతి స్కూల్‌లో బుధవారం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. స్కూల్ డైరెక్టర్లు ఎం ప్రత్యూషసాయి, కృష్ణజ, కరస్పాండెంట్ వి శ్రీనివాస్, హెచ్‌ఎం ఆర్‌వి రామకృష్ణ, ఉపాధ్యాయులు,, విద్యార్థులు పాల్గొన్నారు

స్థానిక బ్యాంక్ కాలనీలో సన్‌స్కూల్‌లో సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులు పులి వేషాలు, తప్పెటగుళ్ళు, కోలాటం, సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు అలరించాయి. సన్‌స్కూల్, హోటల్ బ్లిస్ సంయుక్తంగా నిర్వహించిన వేడుకలో స్కూల్ డైరెక్టర్ కె శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

చిట్టివలస శ్రీరామకృష్ణా విద్యాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా పలు ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు ఎంవి శివ సాయి ‘పమార్, ఎస్ ప్రసాదరావు పాల్గొన్నారు.

ఒకటో వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం రెడ్డిపల్లి అప్పలరాజు,ఉపాధ్యాయులు రమేష్, మల్లిక, నాగమణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి.

ఆనందపురం : తర్లువాడలో గుడిలోవ విజ్ఞాన విహార్, సరస్వతి విద్యా విహార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, విజ్ఞాన విహార కమిటీ సభ్యులు మజ్జి వెంకటరావు , మాజీ సర్పంచ్ బాలి అయ్యప్ప, వ్యాపారవేత్త మజ్జి నాగరాజు, బాలి రవి పాల్గొన్నారు. మజ్జి వెంకటరావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన వేడుకల్లో విద్యార్థుల సాంప్రదాయ వేషధారణ ఆకట్టుకుంది. విద్యార్థుల భోగీమంటలు, బోగి పండ్లు, గోదా కల్యాణం, పులి వేషాలు, గంగిరెద్దులు వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయిహెచ్‌ఎం జివి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరిలోవ : టిఐసి పాయింట్ వద్ద గల భారతీ ఇంగ్లీషు మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలను 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులు ప్రారంభించారు. బోగి మంటలు, పాలు పొంగించడం, చిన్నారులకు భోగి పళ్ళు పోయడం వంటి వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సంక్రాంతి రోజున వండే అరిసెలు, బూరెలు, మైసూరు పాకం, పొంగడాలు, అప్పాలు, రాగి రొట్టెలు ప్రదర్శన నిర్వహించారు. సంస్థ అధినేత ఎంవి.రావు దంపతులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణా గ్రామర్ స్కూల్‌లో... 10వ వార్డు ఆదర్శనగర్ శ్రీకృష్ణా గ్రామర్ స్కూల్‌లో తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహించిన సంక్రాంతి సంబరాలను విద్యాసంస్థల అధినేత మునికృష్ణమోహన్ ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. భోగీమంటలు, గంగిరెడ్డులు, హరిదాసు, బుడబుక్కల వేషధారణలో చిన్నారుల నృత్యాలు అలరించాయి. సంప్రదాయ కట్టుబొట్టుతో విద్యార్థులు సందడి చేశారు. సంక్రాంతి పుట్టు పూర్వోత్తరాలు, ప్రాముఖ్యతను మునికృష్ణమోహన్ వివరించారు.

ములగాడ : స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రజాసంబంధాల అధికారి యు.ఎస్.శర్మ పాల్గొని పండగల ప్రాముఖ్యతను, సంక్రాంతి విశిష్టతను వివరించారు. విద్యాసంస్థల్లో ఈ వేడుక జరుపుకోవడం మంచి సాంప్రదాయమన్నారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, ప్రిన్సిపాల్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు వెంకటరమణ, రాజీవ్ పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు అలరించాయి.

గాజువాక : గిరీష్ విద్యానికేతన్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. రవీంధ్ర న్యూ ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకల్లో స్థానిక వార్డు కార్పొరేటర్ రాజన్ రామారావు, వైసిపి నేత దేవన్ రెడ్డి పాల్గొన్నారు.

చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కర రావు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ముగ్గురు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో రాణి, సునీత, పద్మ, సరోజిని పాల్గొన్నారు.

అగనంపూడి కొండయ్యవలస విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్లఓ ప్రిన్సిపల్ కె.పద్మావతి ఆధ్వర్యంలో సంకాంత్రి సంబరాలు నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు, రకరకాల పిండివంటలు, భోగీమంటలు, హరిదాసులు గంగిరెద్దుల సందడితో పండగను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవితేజ, శ్రీరాములు, రాణి, రమణమ్మ, చిన్ని, దేవికా ప్రసన్న, సుజాత, రేవతి, లక్ష్మి, స్వరూప, దేవి, సౌందర్య పాల్గొన్నారు. పిల్లలు వివిధ సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించారు.

పిఎం పాలెం : స్థానిక బాబా ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సాంప్రదాయ పిండివంటలు ప్రదర్శన, సాంస్కతిక కార్యక్రమాలు విద్యార్థుల నత్యాలతో కళాశాల ప్రాంగణం పండగ శోభ సంతరించుకుంది. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీలక్ష్మి, అకాడమిక్ డైరెక్టర్ డా సి.వి.గోపినాధ్, ప్రిన్సిపాల్ డా ఎం. గోవిందరాజు పాల్గొన్నారు.

కలెక్టరేట్ : మురళీనగర్‌లోని రవీంద్ర భారతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. భోగిమంటలు వేసి గొబ్బెమ్మలతో తెలుగు సంప్రదాయాన్ని పాటించారు. రంగవల్లులువేశారు. పాలు పొంగించి సంక్రాంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. రవీంద్ర భారతి విద్యాసంస్థల జోనల్ ఇన్‌ఛార్జి వెంకటేష్, డిజిఎం రమ్య, డీన్ దీప, డిఐ బాబు, ప్రధానోపాధ్యాయులు గాయత్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆరిలోవ భారతీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో...

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



బహుమతులు అందిస్తున్న కెకె.రాజు

సీతమ్మధార : వైసిపి ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు మహిళలకు ముగ్గులు, ఇతరత్రా పోటీలు నిర్వహించి విజేతలకు సమన్వయకర్త కెకె.రాజు బహుమతులను అందజేశారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, కుటుంబాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ బాణాలు శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు



గాజువాక రవీంధ్ర ఇండియన్ స్కూల్‌లో...



గాజువాక గిరీష్ పాఠశాలలో..

నేర నియంత్రణపై అవగాహన



కంచరపాలెంలో మాట్లాడుతున్న ఎసిపి పెంటారావు

ప్రజాశక్తి - కంచరపాలెం. సంక్రాంతి పండుగ సందర్భంగా నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కంచరపాలెం గౌరీ డిగ్రీ కళాశాలలో గృహ యజమానులతో బుధవారం ఎసిపి పెంటారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి సొంతూళ్లకు వెళ్లేవారంతా పోలీసులకు సమాచారమిస్తే, వారి ఇళ్ల వద్ద పోలీసుల నిఘా ఉంటుందన్నారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా సూచించారు. కంచరపాలెం క్రైం ఎస్ఐ సునీల్, ఎయిర్‌పోర్టు ఎస్ఐలు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

కంచరపాలెం : .56వ వార్డు దుర్గానగర్‌లో సైబర్ నేరాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐదో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సమీర్ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని ఫోన్ నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింక్‌లకు స్పందిచవద్దని కోరారు. ఆధునిక టెక్నాలజీతో కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, దీన్ని గమనించిన వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు, ఎఎస్ఐ ఆదిరాజు, స్థానికులు పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తతకు ప్రచారం

మధురవాడ : పండగ సందర్భంగా చోరీలు నేరాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఎంపాలెం నేర విభాగం సిఐ రమేష్ సూచించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పద్మనాభం, భీమిలిపట్నం, ఆనందపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని అనుమానిత గ్రామాల్లో ఇప్పటికే నిఘా పటిష్టం చేశామన్నారు. పాత నేరస్తులను ఒక కంట కనిపెడుతున్నట్లు వెల్లడించారు. దీనిపై ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించేందుకు ఆటోల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ఐ ఆర్. శ్రీనివాసరావుతో కలిసి మహిళా సంఘాలకు అవగాహనా కల్పించారు.

ఆనందపురం : నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ బుధవారం ఆనందపురంలో క్రైమ్ ఎస్ఐ మన్మధరావు ఆధ్వర్యంలో పోలీసులు ఆటోలో మైక్ ద్వారా ప్రచారం చేపట్టారు. పండగలకు సొంతూళ్లకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.



మధురవాడలో ప్రచారం నిర్వహిస్తున్న సిఐ రమేష్

వడ్డాదిలో దోమలు స్వైర విహారం

- ★ తాండవిస్తున్న అపారిశుధ్యం
- ★ ఎక్కడికక్కడ చెత్త కుప్పలు, మురుగునీరు నిల్వ
- ★ పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- ★ కంటి మీద కునుకు లేకుండా ఉంటున్న స్థానికులు



వడ్డాదిలో చెత్తా పోగుపడి, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతంలో సంచరిస్తున్న పందులు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండలంలోని వడ్డాదిలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధివీధిలోనూ దోమలు రయ్ మంటూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. ఉదయం, రాత్రి అన్న తేడా లేకుండా దోమలు విజృంభించడంతో జనానికి కంటి మీద కునుకు లేకుండా ఉంది. అయినా అధికారులకు పట్టడం లేదు. ప్రధానంగా వడ్డాదిలో అపారిశుధ్యం తాండవిస్తోంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిల్వ ఉంటుంది. వీటిని తొలగించే చర్యలు పంచాయతీ అధికారులు, పాలకవర్గం చేపట్టడం లేదు. పైగా ఇక్కడ ఫ్యాగింగ్ కూడా చేయలేదు. దీంతో దోమలు వృద్ధి చెంది స్వైర విహారం చేస్తున్నాయి. స్థానికులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. జనం నానా అవస్థలు పడుతున్నా అటు ప్రజా ప్రతినిధులు గాని, ఇటు అధికార యంత్రాంగం గాని పట్టించుకోవడం లేదని జనం మండి పడుతున్నారు. జనం ఇప్పటికే ఆస్పత్రుల పాలవుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని గగ్గోలు పెడుతున్నారు. దోమలు భయానికి సాయంత్రం 5 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు. దోమల నియంత్రణకు మందులు ఎన్ని వాడుతున్నా ఫలితాలు కనిపించడం లేదని, రాత్రి వేళ నిద్ర పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. డెంగీ, మలేరియా వ్యాపించే అవకాశముందని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దోమల నియంత్రణ చర్యలను అధికారులు గాలికొదిలేశారు. సకాలంలో పన్నులు కట్టించుకునే అధికారులు ఈ సమస్యపై మాత్రం స్పందించడం లేదని జనం ఆరోపిస్తున్నారు. శీతకాలం కావడంతో దోమలు మరింతగా వృద్ధి చెందుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- కె.కోటపాడు

ఎపి పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కె.కోటపాడు యూనిట్ కార్యవర్గం ఎన్నికలు మండల కేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల్లో పనిచేస్తున్న మండల పరిషత్, పిఆర్ ఇంజినీరింగ్, జెడ్‌పి ఉన్నతపాఠశాలల్లో పని చేస్తున్న మినిస్టీరియల్ ఉద్యోగులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో యూనిట్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిఎల్.నర్సింగరావు ప్రకటించారు. యూనిట్ అధ్యక్షులుగా డి.మంజువాణి, (మండల పరిషత్తు పరిపాలన అధికారి, కె.కోటపాడు), ఉపాధ్యక్షులుగా జివి.రమణ, మండల పరిషత్తు ఎఒ, దేవరాపల్లి), సంయుక్త కార్యదర్శిగా బివిజిఆర్. కుమార్ (మండల పరిషత్తు ఆఫీసు టైపిస్టు కె.కోటపాడు), కోశాధికారిగా జెవి.చాందిని (జూనియర్ అసిస్టెంట్, జెడ్‌పి హైస్కూల్ కె.కోటపాడు), జిల్లా కౌన్సిల్ సభ్యులు-1గా సిహెచ్.ఈశ్వరరావు (జూనియర్ అసిస్టెంట్ జెడ్‌పి హైస్కూల్ ఎం.అలమండ, జిల్లా కౌన్సిల్ సభ్యులు-2గా ఎన్.సాంబశివరావు (మండల పరిషత్తు కార్యాలయ టైపిస్టు దేవరాపల్లి) ఎన్నికయ్యారు. కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై సంఘం జిలా అధ్యక్షులు ఎస్.సత్తిబాబు అభినందనలు తెలిపారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఎంపిపి సూరిబాబు తదితరులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజాశక్తి దినపత్రిక ముద్రించిన 2023 క్యాలెండర్, డైరీ, డేట్ క్యాలెండర్‌ను బుధవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తన స్వగృహంలో ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చేందుకు ప్రజాశక్తి పత్రిక చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, ప్రజాశక్తి బ్రాంచి మేనేజర్ ఎం.వెంకటేశ్వర్‌రావు, డివిజన్ ఆర్గనైజర్ రమేష్, అనకాపల్లి రిపోర్టర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-2020 క్యాలెండర్..

న్యూస్ 2020 క్యాలెండర్‌ను ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వర్‌రావు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.

నేవీ నిర్వాసిత జెఎసి పెద్దలతో ఎమ్మెల్యే చర్చలు

ప్రజాశక్తి-రాంబిల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేవీ నిర్వాసితులు మండలంలోని వాడనర్సాపురం గ్రామం వద్ద ఎన్ఎఒబి మెయిన్ గేటు ముందు చేస్తున్న ఆందోళన బుధవారం నాటికి 73వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో యలమంచిలి ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు బుధవారం 8 గ్రామాల జెఎసి పెద్దలను చర్చలకు రమ్మని ఆహ్వానించారు. దీంతో జెఎసి పెద్దలు ఎమ్మెల్యే రాజు దగ్గరకి వెళ్లి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తపట్నం, నర్సాపురం, కొప్పుగొండ పాలెం మూడు గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మేజర్ సన్స్‌కు నెలకు రూ.14,300 చొప్పున ఇస్తామని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని తెలిపారు. గుర్తింపు లేని గ్రామాలను గుర్తించేలా చేస్తానని హామీ ఇచ్చారు.



ఆందోళనలో పాల్గొన్న 8 గ్రామాల నేవీ నిర్వాసితులు

పండగకైనా రేషన్ సరుకులు ఇవ్వరా?

ప్రజాశక్తి-అనకాపల్లి

సంక్రాంతి పండుగ దగ్గర పడుతున్నా పేదలకు చౌక డిపోల ద్వారా బియ్యం నేటికీ అందకపోవడం బాధాకరమని సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీలు విమర్శించాయి. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఇంతవరకు కేవలం 25 శాతం మందికే బియ్యం పంపిణీ జరిగిందని, పండగ నాటికైనా బియ్యం వస్తాయా రావో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. వెంటనే బియ్యం, కందిపప్పు, పంచదార వంటి నిత్యావసర సరుకులను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వైఎన్ భద్రం, కె.శంకర్రావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొణతాల హరినాథ్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా ఉషోదయ డిగ్రీ కళాశాల 21వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల 21వ వార్షికోత్సవం బుధవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ప్రశంసించారు. అనంతరం కళాశాల ఛైర్మన్ జె రమణాజీ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో అన్ని కోర్సులు ఉన్న ఏకైక కళాశాల ఉషోదయని తెలిపారు. అనంతరం విద్యార్థులు నృత్య రూపకాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జె కృష్ణకుమారి, డీన్ వెంకట వాసు తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న కళాశాల విద్యార్థినులు

అంగన్వాడీల సమస్యలపై ధర్నా



ధర్నా అనంతరం వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి - పరవాడ

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పరవాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్.దేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ పేరుతో వేధింపుల ఆపాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, వేతనంలో సగభాగం పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సూపర్వైజర్ పోస్టుల్లో వయోపరిమితి తొలగించాలని, హెల్పర్ ప్రమోషన్లను వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్లలో రాజకీయం అరికట్టాలని కోరారు. వర్కర్లతో సమానంగా మినీ టీచర్‌కు వేతనాలు చెల్లించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా తీసుకోవాలని, అదనంగా వేతనం ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమారి, నీలిమ, శాంతి, వెంకటి లక్ష్మి, స్వాతి, అరుణ, రామలక్ష్మి, ముత్యాల రాణి తదితరులు పాల్గొన్నారు.

డి.ఫారం భూములకు ఆన్‌లైన్ చేయాలని వినతి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట
మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఉన్న డి.ఫారం పట్టాలు పొందిన భూములకు ఆన్‌లైన్ చేయాలని మాజీ సర్పంచ్ సీతా వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి బుధవారం వినతి పత్రం సమర్పించారు. 2013లో 150 ఎకరాల డి ఫారం భూమి గ్రామంలోని 180 మంది రైతులకు పట్టాలు ఇచ్చారని, ఎవరి భూమిని వారే సాగు చేసుకుంటున్నారని, ఈ భూములకు ఆన్‌లైన్ చేయాలని కోరారు. ఆన్‌లైన్ లేకపోవడం వలన రైతులకు రైతు భరోసా, నష్టపరిహారం అందడం లేదని తెలిపారు.

పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : సంక్రాంతి పండుగ, అనంతర తీర్థ మహోత్సవాలను పురస్కరించుకొని గ్రామాలలో పేకాట, కోడిపందేలు, బల్లాటలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చోడవరం రూరల్ సిఐ ఎస్.తాతారావు హెచ్చరించారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలోని మండలాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు చేపట్టేందుకు ఎస్సైలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.

వికలాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డీసీఎంఎస్ ఆవరణలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులకు జోనల్ కమిషనర్ వెంకటరమణ చేతులమీదుగా బుధవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ వికలాంగులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కుంచ అరుణకుమారి, బుద్ద శ్రీనివాస్, దొరబాబు, బొడ్డపు ఉమా శంకర్, బి.గణేష్ ఆర్థిక సహకారాన్ని అందించినట్లు సంఘం అధ్యక్షులు పాత్రపల్లి వీరు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కనిశెట్టి సురేష్ బాబు, దొరబాబు, గాడి శ్రీను, సూదికొండ మాణిక్యాలరావు, డొక్కరి హరీష్ పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ముత్యాలమ్మపాలెం గ్రామ మత్స్యకారుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ ఒబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌ఆర్ నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ముత్యాలమ్మపాలెం గ్రామంలో పర్యటించారు. స్థానిక మత్స్యకారులు తమ సమస్యలను నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ స్థానికులకు జగనన్న ఇళ్ల పథకంలో అన్యాయం జరిగిందని, స్థానికులకు కాకుండా వలసదారులకు ఇళ్ళు, స్థలాలను వైసిపి నాయకులు అమ్ముకున్నారని ఆరోపించారు. ఎన్టీపిసి, ఫార్మాసిటీ కంపెనీల్లోఉపాధి కల్పించకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. మామిడిపల్లి పశువైద్యాధికారిణి జి.ప్రియాంక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బి.ప్రసాదరావు, పాడి రైతులనుద్దేశించి మాట్లాడుతూ, పశువుల్లో వ్యాపించే లంపి స్కిన్ వ్యాధి (ముద్దచర్మవ్యాధి) తీవ్రత గురించి వివరించారు. ఈ వ్యాధి బారిన పడకుండా పశువులు రక్షించుకోవాలంటే ప్రతి పాడి రైతు తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని కోరారు. పశువులకు అత్యవసర సమయాల్లో సేవలకు టోల్ ఫ్రీ నెంబర్ 1962కి ఫోన్ చేసి రైతులు పేరు, గ్రామం, మండలం, తెలుపుతూ పశువు అనారోగ్య సమస్యలు వివరించిన వెంటనే అంబులెన్స్ పశువులు ఉన్న ప్రాంతానికి వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నాలుగు నెలలు దాటిన పెయ్యలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు, డాక్టర్ సంధ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పశువులకు వైద్యం చేస్తున్న పశు వైద్యులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


వృద్ధులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట
మండలంలోని పోలేపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా బుధవారం గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తేగాడ సన్యమ్మ అనే వృద్ధురాలు తనకు పెన్షన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి మొరపెట్టుకోగా రేషన్ కార్డు నుంచి పేరు వేరు చేయించి పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత కొలమానంగా కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దొండా రాంబాబు, వైసిపి మండల అధ్యక్షుడు అచ్చం నాయుడు, దాక వరపు నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ సీతా పైడినాయుడు, ఎంపిటీసి సీతావరలక్ష్మి సన్యాసినాయుడు, ఎంపీడీవో సువర్ణ రాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గొలుగొండ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఈ మూడున్నరేళ్ల పాలనలో అమలు చేశామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో రెండో రోజు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలు అందిస్తామని చెప్పి, మూడున్నర సంవత్సరాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న కనకదుర్గ ఆలయంలో వేదపండితులు ఎమ్మెల్యే గణేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో డ్రైనేజీ, విద్యుత్ తీగలు ఇళ్లపై వేలాడుతున్నాయని ప్రజలు వివరించారు. వీటిని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జెడ్పిటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, యువజన పార్టీ అధ్యక్షుల రామకృష్ణనాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు లోచల సుజాత, స్థానిక సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, చీడిగుమ్మల సహకార బ్యాంక్ చైర్మన్ రామకృష్ణ, మాజీ చైర్మన్ కసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో కొత్తపల్లిలో..

దేవరాపల్లి : మండలంలోని ఏ.కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఈనెల 13, 14తేదీల్లో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

జగనన్న తోడు.. చిరు వ్యాపారులకు మేలు

రుణాలు విడుదలలో కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి


చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి, జెసి కల్పనాకుమారి తదితరులు

ప్రజాశక్తి- అనకాపల్లి
జగనన్న తోడు పథకంతో చిరు వ్యాపారులు, సాంప్రదాయ కళాకారులు, వీధి వ్యాపారులకు ఎంతో ఊరట లభిస్తుందని కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అన్నారు. జిల్లాకు విడుదలైన ఆరో విడత జగనన్న తోడు ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టరేట్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా 12,964 మందికి రూ.12.96 కోట్లుతో పాటు, గతంలో రుణాలు పొంది అర్హులైన 20,441 మందికి రూ.34.12 లక్షలు వడ్డీగా వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. జిల్లాలో గత ఐదు విడతలుగా 94,597 మందికి 97 కోట్ల వెయ్యి రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్‌డిఎ పీడీ లక్ష్మీపతి, మెప్మా పీడీ సరోజినీ, డిఎల్‌డిఒ మంజుల వాణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చేనేత శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయ చేనేత అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలో అనకాపల్లి, నంద్యాల, తూర్పుగోదావరి, పార్వతీపురం, విజయనగరం జిల్లాల్లో ఏడు టెక్స్‌టైల్ డిజైనర్, ఏడు క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ కమిషనర్ ఎంఎం నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగుల నియామకం ఉంటుందన్నారు. నెలకు రూ.30 వేలు కన్సాలిడేటెడ్ పారితోషకం ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు http//www.aphandtex.gov.in వెబ్ సైట్‌లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రకటన వెలువడిన 21 రోజుల్లో కమిషనర్, చేనేత జౌళి శాఖ, నాలుగవ అంతస్తు, ఐహెచ్‌సి కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503 అనే అడ్రస్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గుండెపోటుతో ఎంపిడిఒ హఠాన్మరణం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి డబ్బీరు చంద్రశేఖర్ మంగళవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయనకు గుండెపోటు రావడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించగా పరిస్థితి విషమించి అక్కడ మృతి చెందారు. రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు, ఈవోపీఆర్డి ధర్మారావు, మండల వ్యవసాయ అధికారి రంగాచారి, ఇతర మండల శాఖ అధికారులు చంద్రశేఖర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనకాపల్లికి బదిలీపై వచ్చిన ఆయన అనతి కాలంలోనే మంచి అధికారిగా అందరి మన్ననలు అందుకున్నారు. చంద్రశేఖర్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఏఈ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇనప విద్యుత్ స్తంభాలు మార్పిడి కారణంగా పట్టణంలోని నరసింగరావుపేట, చవితిన వీధి, న్యూ బర్మా కాలనీ, జీవి కోటేశ్వరరావు వీధి, దుర్గా లాడ్జి ప్రాంతం, జీవీఎంసీ జోనల్ కార్యాలయ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

జాతీయ యువజనోత్సవాలు ప్రత్యక్ష ప్రసారం

ప్రజాశక్తి- అనకాపల్లి : ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు కర్నాటక రాష్ట్రం హుబ్లీ ధార్వాడ్ జంట నగరాల్లో నిర్వహిస్తున్న 26వ జాతీయ యువజనోత్సవాలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు సెట్విన్ సీఈవో పి.నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తారన్నారు. ఈ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు జిల్లాల్లోని యూత్ క్లబ్బులు, యువజన సంఘాలు, విద్యాసంస్థలను భాగస్వామ్యం చేసేందుకు భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని రాయిపురాజుపేట వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.కోటపాడు మండలం పైడంపేట గ్రామానికి చెందిన కర్నాటక సాయి(19) అనే యువకుడు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం... సాయి మరో వ్యక్తితో కలిసి చోడవరం నుండి వారి స్వగ్రామానికి స్కూటీపై మంగళవారం అర్ధ రాత్రి వెళ్తున్నారు. రాయిపురాజుపేట వద్దకు వచ్చే సరికి ముందు వెళుతున్న లారీ క్వారీ వైపు మలుపు తిప్పుతుండగా, అదుపుతప్పి వీరి స్కూటీ లారీ లోపలకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో సాయి లారీ చక్రాల కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న స్థానిక సిఐ బి శ్రీనివాసరావు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం 108లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి పంపించారు. సాయి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : గ్రామాల్లో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్.నరసింగరావు అన్నారు. దొంగతనాల నివారణకు ముద్రించిన కరపత్రాలను బుధవారం పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయటకు వెళ్లేటప్పుడు చిన్న పిల్లలకు విలువైన వస్తువులు వేయరాదన్నారు. పండగ సెలవులకు బయటకు వెళ్లేటప్పుడు తమ సమీప ప్రాంతంలో పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కొత్తవారికి ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు ఆధార్ కార్డు విధిగా తీసుకోవాలన్నారు. మోటార్ సైకిల్ ఫోర్క్ లాక్ చేసుకోవాలని, పాసింజర్ వాహనాల్లో వెళ్లేవారు తమ మిత్రులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని దొంగతనాలు జరగకుండా నివారించడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సిఐ పి రంగనాథం కోరారు. బుధవారం ఆయన గ్రామాల్లో పర్యటించి దొంగతనాలు నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు అందించారు. సంక్రాంతి సెలవులకు ఇల్లు విడిచిపెట్టి బయటకు వెళ్లేవారు బంగారం వంటి విలువైన వస్తువులను లాకర్లో భద్రపరుచుకొని వెళ్లాలని సూచించారు. మహిళలు విలువైన ఆభరణాలు ధరించి ఒంటరి ప్రదేశాలకు వెళ్లడం మంచిది కాదన్నారు. మోటార్ సైకిల్‌కి తాళాలు అరిగిపోతే కొత్తవి చేయించుకోవాలని సూచించారు.



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ నర్సింగరావు

మృత్యు కూపంగా బిఎన్ రోడ్డు

-పలు చోట్ల కల్వర్టుల నిర్మాణ పనులు - కానరాని హెచ్చరిక బోర్డులు -ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



హెచ్చరిక బోర్డు లేకుండా చేపడుతున్న పనులు

ప్రజాశక్తి -కొత్తకోట:భీమునిపట్నం - నర్సీపట్నం(బిఎన్) రోడ్డులో కల్వర్టుల నిర్మాణ పనులు వాహనదారుల పాలిట మృత్యు కుపాలుగా మారాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, ఆర్అండ్‌బి శాఖ అధికారుల ఉదాసీనత వెరసి వాహన దారుల పాలిట శాపంగా మారింది. రూ.78 కోట్లతో బిఎన్ రోడ్డు విస్తరణ చేపట్టిన సంగతి తెలిసిందే. రావికమతం మండలంలో కొత్తకోట నుంచి దొండపూడి, టి.అర్జాపురం, పి.పొన్నవోలు, మేడివాడ వరకూ మార్గ మధ్యలో సుమారు 12 కల్వర్టులు నిర్మాణ పనులను రోడ్డు కాంట్రాక్టర్లు చేపడుతున్నారు. నిర్మాణ పనుల వద్ద కనీస ప్రమాద హెచ్చరిక బోర్డులు, రెడ్ రిబ్బన్లు ఏర్పాటు చేయక పోవడంతో ఈ రోడ్డులో ప్రయాణం చేసే వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మంగళవారం రాత్రి గోకివాడ గ్రామానికి చెందిన పెద్ది నూకరాజు, లక్ష్మి భార్య భర్తలు పి.పొన్న వోలు గ్రామ సమీపంలో ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి కల్వర్టులో వాహనంతో సహ పడి పోవడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు తగిలి ప్రాణా పాయం నుంచి తప్పించు కున్నారు. దగ్గరకు వచ్చే వరకూ కల్వర్టు నిర్మాణ పనులు కనబడక పోవడంతో ఈ ప్రమాదాలు జరుగు తున్నాయి. గత నెల రోజుల్లో ఈ రోడ్డులో పలు ప్రమాదాలు చోటు చేసుకోగా సంబంధిత ఆర్అండ్ బి శాఖ, పోలీస్ శాఖ అధికారులు స్పందించ లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్డు మర్మత్తులు లేక కల్వర్టుల నిర్మాణ పనులను సూచిస్తూ ఖచ్చితంగా హెచ్చరిక బోర్డులు, రెడ్ రిబ్బన్ ఏర్పాటు చేయాల్సిన కాంట్రాక్టర్ ఆ దిశగా చర్యలు చేపట్టక పోవడం పై పలు వురు వాహనదారులు



గాయడిన మహిళ (ఫైల్ పాటో)

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై కొత్తకోట ఎస్ఐ విభూషణరావును వివరణ కోరగా.. త్వరలోనే కల్వర్టు నిర్మాణ పనుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తామని, అందుకు ఆర్ అండ్‌బి శాఖ అధికారులతో సంప్రదింపులు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల దృష్టిలో పెట్టుకొని వాహన దారులు పలు జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సూచించారు.



రాజేష్‌ను సన్మానిస్తున్న అద్యాపకులు

కాంట్రాక్టర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు

రాజేష్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-కొత్తకోట:అనకాపల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్టర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల జువాలజీ అధ్యాపకులు వివల్ వి.రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కళాశాలలో అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రి పాల్ బి.సాయి కుమార్ మాట్లాడుతూ, అధ్యాపకులు సంక్షేమాభివృద్ధి కోసం రాజేష్ కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లాలో సుమారు 20 ప్రభుత్వ కళాశాలలో ప్రయివేట్ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారని, వారి సమస్యలపై రాష్ట్ర సంఘం అధ్యక్షులు బిఎస్ఆర్ శర్మ, జనరల్ కార్యదర్శి బి.జే గాంధీ సహకారంతో పోరాటం చేస్తామని జిల్లా అధ్యక్షులు రాజేష్ పేర్కొన్నారు.

నక్కపల్లి: అనకాపల్లి జిల్లా కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న విఎల్‌వి. రాజేష్, కార్యదర్శిగా నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకులు వి.అప్పారావు ఎన్నికయ్యారు. విశాఖలో సిఐటియు కార్యాలయంలో బుధవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బిఎస్ ఆర్ శర్మ జనరల్ సెక్రెటరీ బిజె గాంధీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అప్పారావు తెలిపారు.



మాట్లాడుతున్న జెడ్‌పిటిసి

రాయితీపై మిశ్రమ దాణా

ప్రజాశక్తి-రోలుగుంట:పాడి పశువులలో పాడి ఉత్పత్తి పెరుగుదలకు, పునరుత్పాదక సామర్థ్యం, వ్యాధి నిరోధకశక్తి పెరుగుదలకు అవసరమైన వివిధ పోషక పదార్థాలతో సమతుల్యం చేసిన సంపూర్ణ మిశ్రమ దాణాను 60 శాతం రాయితీపై ప్రభుత్వం సరఫరా చేస్తుందని మండల పశుసంవర్ధకశాఖ అధికారులు పేర్కొన్నారు. బుధవారం రోలుగుంటలో 5వ విడత మిశ్రమ దాణాను జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా వివిధ రైతు భరోసా కేంద్రాల ద్వారా సుమారు 21వేల కేజీల దాణాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రొయ్యల పరిశ్రమను తెరిపించాలి

ఎమ్మెల్యే బాబూరావుకు వినతి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:గడచిన నాలుగు నెలలుగా మూసివేసిన కోస్టల్ గోల్డ్ రొయ్యల పరిశ్రమను కంపెనీ యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు తెరిపించాలని స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు కార్మికులు వినతిపత్రం అందించారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండవ రోజు ధర్మవరం అగ్రహారం గ్రామంలో పాల్గొన్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావుకి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, కార్మికులు మాట్లాడుతూ, గత 4 నెలలుగా కంపెనీని మూసివేయడంతో చేయడానికి పనులు లేక పూర్తిగా వేతనాలు లేక అర్థాకలితో జీవిస్తున్నామని తెలిపారు. తమను ఆదుకోవాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ నడపడానికి ప్రభుత్వం నుండి కావలసిన అనుమతులు అన్నీ వచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన శాసనసభ్యులు గొల్ల బాబూరావు కంపెనీని



వినతిపత్రం ఇస్తున్న అప్పలరాజు, కార్మికులు

తెరిపించి నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారన్నారు.కంపెనీ మూసివేసిన నాటికి పని చేస్తున్న కార్మికులకు వేతనాలు ఇచ్చే విధంగా యాజమాన్యంతో మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, మాజీ సర్పంచ్ వెదుళ్ళ బంగారి, నాయకులు శ్రీపాదుల గోవిందరావు, కర్రి నాగేశ్వరరావు, కర్రి శ్రీను బాబు, పోలిశెట్టి శ్రీనువాసరావు, నగిరెడ్డి ఆది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యులు

గుండుపాలలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో గుండు పాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. మెడికల్ ఆఫీసర్ పి.శ్యామ్‌కుమార్ 128 మందికి వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు.అనంతరం రక్త పరీక్షలు నిర్వహించారు. డిఆర్‌పి ఎస్.గోవిందు మాట్లాడుతూ, హెచ్ఐవి, సుఖవ్యాధులు, టీబీ వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జె.రామకృష్ణ, ఎంపిటిసి. కె.సత్యనారాయణ, సచివాలయ సెక్రెటరీ ఎల్.నాగ్రేంద్రకుమార్, గ్రామ వైద్య సిబ్బంది సిహెచ్.ఒ. పి.లోవలక్ష్మి, ఏఎన్ఎం నూకరత్నం, ఆశా వర్కర్లు, లింక్ వర్కర్స్ పి.అంబిక, లక్ష్మి, నాగసత్యనారాయణ పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

అంగన్వాడీల సమస్యలపై వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి: అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలని బుధవారం తహసిల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ర్యాలీలు, సమావేశాలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 1ను రద్దు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందశారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే చర్యలు

కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ అహ్మద్

ప్రజాశక్తి-కొత్తకోట:సంక్రాంతి పండ గను పురస్కరించుకొని గ్రామాలలో కోడి పందాలు, జూదం, గుళ్ళ ఆటలు వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ అహ్మద్ హెచ్చరించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, పండగ సందర్భంగా ఇల్లు వదిలి బంధువుల ఇంటికి వెళ్లే వారు



మాట్లాడుతున్న సిఐ

ఇంటిలో డబ్బు, బంగారం వంటి విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. వీరు ముందుగా స్థానిక పోలీస్ లకు సమాచారం అందిస్తే ఆ ఇల్లుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపినా, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనం నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడి పందాలు, జూదం శిభిరాల సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని సిఐ హామీ ఇచ్చారు. సర్కిల్ పరిధిలో సిబ్బంది కొరత నివారణకు జిల్లా ఎస్పీకి నివేదించామని సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టినట్టు సిఐ ఇలియాస్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్ఐ విభూషణరావు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని కవగుంట గ్రామంలో సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు ఆధ్వర్యంలో గ్రావెల్ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే ఈ గ్రావెల్ రోడ్లు అన్నింటిపైనా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతున్నారు.ఆర్అండ్‌బి రోడ్డు నుంచి కొప్పాక అచ్చం నాయుడు ఇంటి వరకు సుమారు 200 మీటర్లు గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తే గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు కల్పించాలని కోరారు.



చేపడుతున్న రోడ్డు పనులు

హెచ్‌పిసిఎల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో సిఐటియు విజయభేరి

ప్రజాశక్తి -ములగాడ, విశాఖ

హెచ్‌పిసిఎల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో సిఐటియు విజయభేరి మోగించింది. ఈ ఎన్నికలో పెట్రోలియం వర్కర్స్ యూనియన్ విశాఖ రిఫైనరీ, హెచ్‌పిసిఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్యానళ్లు పోటీ పడ్డాయి. 1018 మంది ఓటర్లు ఉన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ అధికారి బడే శ్రీను ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. సాయంత్రం సాయంత్రం ఐదు గంటల తర్వాత లెక్కింపు ప్రారంభమైంది. హెచ్‌పిసిఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ప్యానల్‌కు చెందిన చందా శ్రీనివాసులు- 533, డి.సూర్యప్రకాష్- 524, బి.విజయబాబు -514, బి.పార్థసారథి- 509, అరవింద్ కుమార్ -505, విఎల్.శ్యాంప్రసాద్- 500, బి.హరికృష్ణ -496, సి.జగదీశ్వరరావు- 491, విజయకుమార్- 485 ఓట్లను సాధించి విజయం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌పిసిఎల్ గేటు వద్ద సిఐటియు నాయకులు సంబరాలు జరుపుకున్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నాడు నేడుతో పాఠశాలలు అభివృద్ధి

ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ:సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. బుధవారం గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో కోటి 30 లక్షలతో పూర్తయిన పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చీడిగుమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇటీవల నాడు నేడు పథకం ద్వారా రూ.70లక్షలతో పనులు పూర్తి చేయడంతో 300 మంది విద్యార్థులకు మంచి విద్య అందుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో మరో 20లక్షలకు పైగా నిధులతో అదనపు భవనాలు, ప్రహరీ పనులు పూర్తి చేశామన్నారు. ప్రధానంగా గ్రామ సచివాలయం పనుల కోసం 40లక్షలకు పైగా నిధులు మంజూరు కావడంతో పనులు పూర్తి చేయడం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ ప్రసాద్, హైస్కూల్ హెచ్‌ఎం గండేపల్లి నాగేంద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ నాయుడు, సర్పంచ్ కె.చిన్నబ్బాయి, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

దాతల దాతృత్వం

బాధితుడు నీరజ్‌కు రూ.74,672 సహాయం

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోటలో పిఎస్‌ఆర్‌ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థుల రూ. 28,050లను బోన్‌మ్యారో బాధితుడు నీరజ్‌కు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, బంధువులు, బోధనేతర సిబ్బంది, 46,622లు సేకరించగా మొత్తం రూ.74,672 రూపాయలు నీరజ్ తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు. ఈ విరాళాలు సేకరణలో గుమ్మిడు కన్నయ్యదొర (స్కూల్ అసిస్టెంట్ తెలుగు) ముఖ్య పాత్ర వహించారు. ఆయన్ని ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు అభినందించారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -మాడుగుల :ప్రజాశక్తి 2023 మాడుగుల, చీడికాడ క్యాలండర్‌ను బుధవారం అనకాపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వేంకటేశ్వరరావు ఆవిష్కరించారు. గత కొద్ది కాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంవిఆర్ చేతుల మీదుగా జరిగిన క్యాలండర్ ఆవిష్కరణలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, పత్రికా ప్రతినిధులు, ఎంవిఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు



చోడవరంలో భోగి మంటలు వేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి:మండలంలోని గొలగాం పంచాయతీ కొత్త తలారివాని పాలెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. హరిదాసు, బుడబుక్కల వేషధారణ, డుడు బసవన్న, జంగమ దేవర వంటి వేషాలతో పాటు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డి నారాయణరావు, ఉపాధ్యాయులు జె.ఉషాకుమారి, స్కూల్ కమిటీ చైర్మన్ నారపిన్ని బాబురావు, ఎం.లోవలక్ష్మి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బుచ్చయ్యపేటలో హరిదాసు వేషధారణ

స్థానిక బైపాస్‌లోని ప్రశాంతి నికేతన్ ఎంవివిఎస్.మూర్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంట వేసి, రకరకాల రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, కోడి పందాలు, గాలిపటాలు, గోదాదేవి అలంకరణలతో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డివి శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సంప్రదాయ పిండి వంటలు, గాలిపటాలు, పెయింటింగ్, స్లో సైక్లింగ్ వంటి వాటిలో పోటీలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ చెల్లా నరసింహం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, డీన్ అడ్మిన్ డాక్టర్ కె ఎస్ ఈశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బత్తుల నోబెల్ కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గ్రామీణ సంస్కృతి, వృత్తులు ఉట్టిపడే విధంగా వివిధ రకాల వేషధారణలతో కళారూపాలను వేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బుచ్చయ్యపేట జాజిమొగ్గల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో భోగి మంటలు, హరిదాసు వేషాలు, గంగిరెద్దులు వేషాలు వేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుద్ధ కాశి, ఉపాధ్యాయులు వమ్మి అప్పారావు, ప్రిన్సిపాల్ జాజిమొగ్గల శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చోడవరం : స్థానిక ఆడమ్స్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు వేసి భోగి మంటను వెలిగించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, బద్రి మహంతి ఫాల్గుణ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా పెద్దలను గుర్తు చేసుకుంటామని, వారిని స్మరించుకొని వాళ్లకి కొత్త బట్టలు, నైవేద్యం పెట్టి పూజిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిత, ప్రధానోపాధ్యాయులు వివి సుబ్బారావు, ఉష, దయామణి, హరిత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రోలుగుంటలో సాంప్రదాయ వేషధారణలో చిన్నారులు



పాయకరావుపేటలో నృత్యం చేస్తున్న చిన్నారులు

మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లి జెడ్పీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేశారు. ముగ్గుల పోటీలు, గాలిపటం పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నూకరాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బి.రత్నరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోలుగుంట: మండలంలోని కొంతలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. హరిదాసు, రైతు, బ్రాహ్మనుడు, డాక్టర్, లాయర్, గ్రామీణ వృత్తుల వంటి వేశాలతో విద్యార్థులు అలరించారు. భోగి మంట, ముగ్గులు పోటీలు, క్షీరన్నం చక్కగా తయారు చేసారు. హెచ్‌ఎం బివి.రమణ సంక్రాంతి పండుగ విశిష్ఠత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, మూర్తి, కిరణ్, రమణ, చిన్నయ్యదొర, త్రినాధ్‌రావు, శివ ప్రసాద్, సత్తిబాబు, సంతోషి, విజయలక్ష్మి, దనలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

పాయకరావుపేట:శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో సంక్రాంతి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. సంప్రదాయ, మానవతా విలువలు చాటి చెప్పే విధంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భానుమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉషారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలు చేపడితే చర్యలు

జివిఎంసి కమిషనర్ రాజాబాబు

ప్రజాశక్తి-విశాఖపట్నం : నగరంలో అనధికార నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నగరంలో ప్లాను అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టంచేశారు. అనుమతులు తీసుకున్నవారు ప్లాన్ ప్రకారం భవనాలు నిర్మించాలని, ప్లాన్ పరిధి దాటి నిర్మాణాలు చేయవద్దని సూచించారు. భవన నిర్మాణదారులు పిక్క, సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము వంటి సామాగ్రిని ప్రజలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై వేయరాదని, శిథిల, పాత భవనాలను తొలగించిన వ్యర్థాలను రోడ్డు పక్కన, ఖాళీ స్థలాలలోను వేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడంతో పాటు భవన యజమాని నుంచి అపరాధ రుసుం వసూలు చేస్తామన్నారు. ఫుట్ పాత్‌లపై బడ్డీలు, టిఫిన్ బళ్ళ లాంటి దుకాణాలను ఏర్పాటుచేసి ప్రజలకు అసౌకర్యం కలిగించరాదని తెలిపారు. సెల్లార్లను వ్యాపార సంస్థలుగా మార్చితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాజకీయ పార్టీలు, వివిధ ఫంక్షన్లు, పండుగలు సందర్భంగా జివిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం అనుమతి లేకుండా రోడ్లను తవ్వి, హోర్డింగులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న కమిషనర్ రాజాబాబు

సైకో పాలన పోవాలి : టిడిపి



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : అస్తవ్యస్త పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన సైకో జగన్మోహన్‌రెడ్డి పాలన పోవాలని, సైకిల్ పాలన రావాలని టిడిపి దక్షిణ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి అన్నారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదంతో గురువారం దక్షిణ నియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధపడగా పోలీసులు నిరాకరించడంతో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ బైక్ ర్యాలీకి ముందస్తు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చినా అనుమతించ లేదన్నారు. జిఒ 1 ఉన్నందున అనుమతి నిరాకరించారని చెప్పారు. టిడిపిని అడ్డుకోవడం కోసం ఈ జిఒ తెచ్చారని ఆరోపించారు. అప్పుల పాలైన, అభివృద్ధికి దూరమైన ఎపిని ఆదుకోవాలంటే తిరిగి చంద్రబాబు పాలన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కార్పొరేటర్ గొలగాని వీరారావు, విల్లూరి డాక్టర్ చక్రవర్తి, గోడి నరసింహచారి, బొచ్చా రామురెడ్డి, పాల శ్రీహరిరెడ్డి, ఉరుకుటి గణేష్, అబ్దుల్ చిన్న రెహమాన్, వాసుపల్లి రామ్‌కుమార్, బంటుపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి అండర్ వాటర్ టర్నల్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఈ నెల 13 నుంచి బీచ్ రోడ్లో అండర్ వాటర్ టర్నల్ ఎక్స్‌పో ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు రూ.4 కోట్లు ఖర్చు చేసి విదేశీ టెక్నాలజీతో సుమారు రెండువేల రకాల చేపల ప్రదర్శన ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహకుడు రాజారెడ్డి తెలిపారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 13 నుంచి ప్రారంభం అయ్యే ఎగ్జిబిషన్ మూడు నెలల పాటు ఉంటుందన్నారు. విదేశాల నుంచి రప్పించిన వివిధ రకాల సముద్రపు చేపలతోపాటు కొన్ని నదుల యొక్క ప్రత్యేకమైన చేపలను కూడా ప్రదర్శనకు ఉంచుతున్నట్లు చెప్పారు. చేపల ప్రదర్శనతోపాటు 100కు పైగా స్టాల్స్, 12కు పైగా ఏమ్యూజ్ మెంట్ పార్కులు సందర్శకులకు సరికొత్త అనుభూతిని స్తాయని పేర్కొన్నారు.

స్టీల్‌ప్లాంట్ అమ్మకం

భోగిమంటల్లో మటుమాయం కావాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకం భోగిమంటల్లో మటుమాయం కావాలని విశాఖ పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భోగి రోజున ప్రతి ఒక్కరూ మంటల్లో ఒక కర్ర, ఒక పిడక, అగర్‌బత్తీ ఏదో ఒకటి వేసి నిరసన తెలపాలని కోరారు.

కాకినాడ-విశాఖపట్నం మేము రైళ్ల రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కార్యాచరణ, సాంకేతిక కారణాల రీత్యా కాకినాడ-విశాఖపట్నం 17267/17268 మేము రైళ్లను ఈ నెల 12న రద్దు చేసినట్లు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ప్రజలు గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.